జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"









## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

## మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో

బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా...
కెమెరా క్లిక్ మనిపించిన CM CBN



## వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన

# సాగునీటి ప్రాజెక్టులు

- ప్రాజెక్టులు పూర్తి చేయడం కాదు... నిర్వహణకూ డబ్బులు ఖర్చు చేయలేదు
- రూ.5.40 కోట్లతో 'సోమశిల'కు తక్షణ మరమ్మతులు
- రాష్ట్రంలో ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- సర్వేరాళ్లపై బొమ్మలకు, రిషికొండ ప్యాలెస్ కు కోట్లు ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం
- కీలకమైన సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది
- నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

**ఆత్మకూరు/సోమశిల, మహానాడు:**

ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండేది. అలాంటి రాష్ట్రం గత ప్రభుత్వ తప్పుడు విధానాలు, నిర్లక్ష్య ధోరణి కారణంగా వ్యవసాయం సాగక గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది.

రాష్ట్రంలో కరవు అనేది ఉండకూడదు. రైతులకు సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాం. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి యేటా రూ.20 వేల సాయం అందిస్తాం. సోమశిల ప్రాజెక్టును సద్వినియోగం చేసుకునేలా బాధ్యత తీసుకుని పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం. నేను ఇక్కడికి రాకపోతే అధికారులు తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటారన్న ఉద్దేశ్యంతో వచ్చి పరిశీలించి ప్రాజెక్టు భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును ఆయన సోమవారం పరిశీలించారు. మ్యాప్ పాయింటింగ్ ద్వారా ప్రాజెక్టు పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### సోమశిల ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తాం

దెబ్బతిన్న సోమశిల గేట్లు రిపేరు చేయించి, అప్రాన్ నిర్మిస్తాం. స్లూయిస్ లో కూడా గోడ నిర్మిస్తాం. రూ.5.40 కోట్లతో గేట్లు మరమ్మతులు చేయిస్తాం. రాష్ట్రంలోని ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.300 కోట్లు ఖర్చు అవుతుంది. ఒక్క సోమశిలకే రూ.140 కోట్లు అవసరం అవుతుంది. గేట్లు కూడా సరిగా పనిచేయడం లేదు. ఆస్తిని నిర్మించడం ఎంత ముఖ్యమో దాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు, మెయింటెనెన్స్, కాల్వల్లో పూడికలు తొలగించడం చాలా ముఖ్యం. కానీ ఐదేళ్లుగా ప్రాజెక్టుల స్థితిగతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సోమశిల ప్రాజెక్టు చారిత్రాత్మకమైంది. 38 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టును ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 78 టీఎంసీలకు పెంచారంటే అది ఎన్టీఆర్ దూరదృష్టి వల్లే. సోమశిల ద్వారా 5.84 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. 2018 ప్రాజెక్టుకు నీళ్లు అనుకున్న స్థాయిలో రాకపోవడంతో పంటలు దెబ్బతింటాయని శ్రీశైలం నుండి 25 టీఎంసీలు తీసుకొచ్చి పంటలు కాపాడాం.

రైతుల సమస్యలు అర్థం చేసుకునే పార్టీ టీడీపీ. కండలేరులో కూడా 68 టీఎంసీలు నిల్వచేసుకొని 3 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. ఈ రెండు ప్రాజెక్టుల్లో నీళ్లుంటే నెల్లూరు, కొంత తిరుపతి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు నీళ్లివ్వొచ్చు. ఈ యేడాది ఎగువ ప్రాంతాల్లో వర్షాలు బాగా పడ్డాయి.. రాష్ట్రంలో కూడా బాగా కురిశాయి. కృష్ణా నదిపై ఉన్న జలాశయాలన్నీ నీటితో కళ కళ లాడుతున్నాయి. పెన్నాకు కూడా వరద పెరిగితే కండలేరు, సోమశిల కూడా మిగతా.. 2లో



# 23న అన్ని గ్రామ పంచాయతీల్లో సభలు

- 2 రోజులు ముందుగానే దండోరా వేసి ప్రజలకు చెప్పాలి
- ఉపాధిహామీ కింద ఏడాదిలో 100 రోజులు పని దినాల కల్పనపై అవగాహన తేవాలి
- 2024-25 సం.రం లో చేపట్టే పనులపై సభ ఆమోదం తీసుకోవాలి
- సభలు అర్థవంతంగా జరగాలంటే ప్రజలు, అధికారులు మనస్ఫూర్తిగా పాల్గొవాలి
- సచివాలయ ఉద్యోగులు భాగస్వాములు కావాలి
- పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దు
- ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్

**అమరావతి, మహానాడు:**

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23వ తేదీన 13వేల 326 గ్రామ పంచాయతీల్లో మునుపెన్నడూ లేని విధంగా ఒకేరోజు గ్రామ సభలను నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మిగతా.. 2లో



# కలుషిత ఆహారంతో ముగ్గురు విద్యార్థులు మృతి!

5లో



# పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్

- జాబ్ డెస్టినేషన్‌గా ఏపీ
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం
- ప్లాంట్ కాదు.. ఫాక్స్ కాన్ మెగా మ్యానుఫ్యాక్టరింగ్ సిటీ ఏర్పాటు చేయండి
- ఫాక్స్ కాన్ ప్రతినిధులకు ఘనస్వాగతం పలికిన ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిన ఫాక్స్‌కాన్

**అమరావతి, మహానాడు:**

ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన లోకేష్, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం ఫాక్స్ కాన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసానికి చేరుకున్న ఫాక్స్ కాన్ బృందానికి లోకేష్ స్వాగతం పలికారు. కంపెనీ ప్రతినిధులకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న మిగతా.. 4లో







03

ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డి సస్పెన్షన్



07

మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి సర్కారు ప్రాధాన్యం



03

సీఎం చంద్రబాబుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు



04

'ధరణి' సమస్యలకు త్వరలో చరమగీతం

# క్రీడలకు కేంద్ర బిందువుగా తెలంగాణ

- రాబోయే ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలే లక్ష్యం
- ప్రతి క్రీడకు ప్రాధాన్యం దక్కాలి
- యంగ్ ఇండియా బ్రాండ్‌గా తెలంగాణ
- స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకే అన్ని క్రీడా విభాగాలు, శిక్షణ సంస్థలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**

దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు.

దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్య మిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో...

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో క్రీడా పాఠశాల


చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024


# 23న అన్ని గ్రామ పంచాయతీల్లో సభలు

(మొదటిపేజీ తరువాయి..)

పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి కె.వపన్ కల్యాణ్ వెల్లడించారు. గ్రామ సభలపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా పరిషత్ సిఇఓలు, డిపిఓలు, డ్వామా పిడిలు, ఎంపిడిఓలు తదితర అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి గ్రామ సభలు విజయవంతానికి తీసుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పంచాయితీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖల్లో పనిచేయడమంటే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, నిరుపేద కూలీలకు సేవ చేయడమేనని తాను నమ్ముతున్నాని అన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థలో గ్రామ



పంచాయతీ నుండి జిల్లా పరిషత్ వరకూ పటిష్ఠంగా ఉన్నప్పుడే అనుకున్న అభివృద్ధి సాధించగలుగుతామని, తద్వారా మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించగలుగు తామని పేర్కొన్నారు. దానిలో భాగంగానే ఈనెల 23వ తేదీన సభలు నిర్వహించి, ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఉపాధిహామీ పథకంలో ప్రతి కుటుంబానికి సం.రం.లో 100 రోజుల పని దినాలను కల్పిస్తున్న అంశంపై అవగాహన కల్పించడంతో పాటు కూలీ లకు గల హక్కుల గురించి వివరించాల్సివుందన్నారు. అంతే గాక ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోడానికి సంబంధించిన పనుల వివరాలను గ్రామ సభలో ప్రతి ఒక్కరికీ అర్ధమయ్యే రీతిలో వివరించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

సభ సమాచారాన్ని కనీసం రెండు రోజులు ముందుగానే ఆయా గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలందరికీ తెలియ జేయడం ద్వారా ప్రజలందరూ అధిక సంఖ్యలో సభలో పాల్గొనేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

అదే విధంగా జిల్లా పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బందికి గ్రామ సభ నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సభలు అర్ధవంతంగా జరగాలంటే గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ సభల్లో మనస్ఫూర్తిగా పాల్గొనాలని ఆయన సూచించారు. గ్రామ సచివాలయల్లో పనిచేసే అందరు ఉద్యోగులు గ్రామ సభల్లో ప్రజలు అధికసంఖ్యంలో పాల్గొనేలా చేసి సభలు విజయవంతా నికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా 2024-25 ఆర్ధిక సంవత్సరంలో చేపట్టనున్న ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామ సభలో చర్చించి గ్రామ సభ ఆమోదం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

కొంతమంది డ్వామా పీడీలు గ్రామాలను సందర్శిచడం లేదని పని ప్రదేశాలను తనిఖీ చేయడం లేదని, సోషల్ ఆడిట్ సభలకు హాజరు కావడం లేదని కింది స్థాయి అధికారులపై నియంత్రణ లేదన్న కొన్ని వాస్తవాలు తన దృష్టికి వచ్చాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. క్లస్టర్ స్థాయిలో పనిచేసే ఏపీడీలు పని ప్రదేశాలకు వెళ్ళడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని ఇక మీదట అలాంటి విధానాలను మార్చుకోవాలని సూచించారు. అంతేగాక మండల స్థాయిలో పథకం అమలులో పూర్తి బాధ్యత వహించాల్సిన ఎంపీడీవోలు ఇది మనపని కాదన్నట్టు వ్యవహరిం చడం... కేవలం సంతకాలకే పరిమితం కావడం, పని ప్రదేశంలో మస్టర్లు, తనిఖీ చేయకపోవడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటి వారిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పనికి సంబంధించిన రిజిష్టర్లు, వర్క్ ఫైల్స్ చాలా మండలాల్లో సరిగ్గా నిర్వహించడం లేదని, ఇక మీదట ఎంపీడీవోలు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, ఏపీవోలు, ఈసీలు, టీఏలు తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించడం లేదని చాలా ఫిర్యాదులు ఉన్నయన్నారు.

అవినీతి ఏస్థాయిలో జరిగినా క్షమించేది లేదని ఫీల్డ్ అసిస్టెంట్ స్థాయి నుండి పీడీ వరకూ సోషల్ ఆడిట్ గ్రామ స్థాయి ఆడిటర్ నుండి రాష్ట్ర స్థాయి డైరెక్టర్ వరకూ ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని చెప్పారు.

ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ సోషల్ ఆడిట్ పబ్లిక్ హియరింగ్ కు డ్వామా పీడీలు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ఈనెల 23 నుండి జరిగే ప్రత్యేక గ్రామ సభల్లో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, రీచార్జి పిట్ ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ సంచాలకుడు కృష్ణ తేజ్, ఇఎన్సీలు బాలూ నాయక్, సంజీవ రెడ్డి, వాటర్ షెడ్ డైరెక్టర్ పీవీఆర్ఎం రెడ్డి, అదనపు కమిషనర్ సుధాకర్ రావు, జాయింట్ కమిషనర్ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ, సోమశిల నుంచి తిరుగు పయనమైన సీఎంకు ఘన వీడ్కోలు



**తిరుపతి, మహానాడు:** తిరుపతి జిల్లా శ్రీసిటీ, నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్టు పర్యటన ముగించుకుని సోమవారం సాయంత్రం 6.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఘన వీడ్కోలు లభించింది. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డీఐజీ షిమోషి బాజ్ పాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సల్, డీఆర్వో పెంచల కిషోర్, చంద్రగిరి, శ్రీకాళహస్తి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# క్రీడలకు కేంద్ర బిందువుగా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి..)

ఉపాధ్యాయలు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు..

## సమగ్ర అధ్యయనం

హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగా నికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశిం చారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధనకు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు, వారికి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తది తరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా పేరు ఖరారు చేశామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.







# వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు

(మొదటిపేజీ తరువాయి..)

నిండుతాయి. భూమినే జలాశయంగా చేయగలిగితే నీటి సమస్యే ఉండదు. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పండిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు... రాష్ట్రంలో ఇప్పటివరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఏపీలో ఆగస్టు నెలలో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నాడు. రేడియం క్రస్ట్ గేట్లు, స్లూయిస్‌లు దెబ్బతిన్నాయి...కొన్ని గేట్లు తుప్పుపట్టి పోయాయి అని సీఎం అన్నారు.

## సర్వేరాళ్లపై బొమ్మలకు పెట్టిన ఖర్చులో సగం పెట్టినా ప్రాజెక్టులు పూర్తయ్యేవి

రైతాంగం మొత్తానికి నీళ్లు ఇచ్చే మార్గం చూస్తున్నా. పట్టిసీమను కూడా నాడు వ్యతిరేకించారు...అయినా నిర్మించి 100 టీఎంసీలు శ్రీశైలంలో నిల్వ చేశాం. నాగార్జున సాగర్ కుడి కాల్వకు గోదావరి నీళ్లు తెస్తే 160 టీఎంసీలు పొదుపు చేసుకోవచ్చు. వాటితో రాయలసీమలోని రిజర్వాయర్లన్నీ



నింపుకోవచ్చు. నాగార్జున సాగర్ వద్ద నల్లమల అడవుల మీదుగా టన్నెల్ నిర్మించి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే వేల టీఎంసీల నీళ్లు గోదావరి నుండి సీమకు తెచ్చుకోవచ్చు. డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పనిచేస్తారా? ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధా న్యతలు తెలిసిన ప్రభుత్వమిది. పాత రోజులు మరచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పనిచేయాలి.. సకాలంలో పనులు పూర్తి చేయాలి.

గత ప్రభుత్వంలో సర్వే రాళ్ల పై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. రిషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చుపెట్టినా ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవి. తుంగభద్రలో గేటు కొట్టుకుపోతే వెంటనే ఇంజనీర్ ను పంపాం. కర్ణాటకకు మన మంత్రులు వెళ్లి మాట్లాడారు. మన వద్ద ఉన్న ఇంజినీర్ కన్నయ్యనాయుడును పంపాం. మూడు, నాలుగు రోజుల్లోనే గేటు పెట్టి నీటిని నిల్వచేయగలిగాం వారికి అభినందనలు తెలుపుతున్నా అని అన్నారు.

## తప్పు చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదలను

నేను సీఎంగా బాధ్యతలు చేపట్టగానే 5 హామీల అమ లుపై సంతకాలు పెట్టాను. చదువుకున్న యువతకు ఉద్యోగా లివ్వాలనే ఉద్దేశ్యంతో మెగా డీఎస్సీలో భాగంగా 16,347 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నాం. రెండో సంతకం





ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పై చేశాం. మీ భూములకు కూడా టెండర్ పెట్టడానికి గత పాలకులు ఈ చట్టాన్ని తెచ్చారు. మదనపల్లిలో ఫైళ్లు తగలబెట్టారు. షార్ట్ షర్క్యూట్ అని ప్రచారం చేశారు. ఇది షార్ట్ సర్క్యూటా...లేక వివేకా నందరెడ్డిలాగా గొడ్డలిపోటా అన్న అనుమానం వచ్చింది.

కరుడుగట్టిన నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి మాట్లాడుతున్నారు. గుడ్డ కాల్చి ముఖాన వేసి తుడుచు కోమని చెప్తున్నారు. వివేకాను చంపి నారాసుర రక్త చరిత్ర అని మళ్లీ నాపైనే కథనాలు రాశారు. అందుకే మదనపల్లిలో ఫైల్స్ దగ్ధంపై డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారులను పంపి అక్కడికి విచారణకు ఆదేశించాను. అసైన్డ్ భూములను 22ఏ నుండి ఫ్రీహోల్డ్ చేసి భూములు దోచేశారు. ఇళ్లలో కూర్చుని నచ్చి నట్లు ఫైళ్లు రాశారు. నిన్న పోలవరం ఫైల్స్, అంతకముందు పొల్యూషన్ బోర్డు ఫైల్స్ కాల్చేశారు. ఫైల్స్ తగలబెట్టి మళ్లీ ఏమీ తెలియనట్లుగా ఎదురు మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వంలో రాజకీయ కక్షలు ఉండవు...కానీ తప్పులు చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదలం.

## ఇసుక ర్యాంపులు పరిశీలిస్తా..

ఇసుకను ఫ్రీగా ఇవ్వాలని చెప్పిన మాట ప్రకారం అమలు చేశాం. నాకు ఎన్ని సవాళ్లు వచ్చినా ఎదుర్కొంటా. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలను కోరుతున్నా...మనకు మంచి పేరు రావాలంటే కలిసి పనిచేయాలి. ఉచిత ఇసుక చివరి లబ్ధిదారు వరకు చేరాలి. సీనరేజ్, రవాణా, తవ్వకం ఖర్చు తప్ప ఇసుకకు ఒక్కరూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు. అప్పుడప్పుడు ఇసుక ర్యాంపులను నేను కూడా సందర్శిస్తా. పేదలకు రూ.5లకే అన్నక్యాంటీన్ ద్వారా అన్నం పెడుతుంటే సహించలేకపోతున్నారు. ఇటీవల 100 క్యాంటీన్లు ప్రారం భించాం...త్వరలో అన్నింటినీ ప్రారంభిస్తాం. మద్యంలో కూడా సొంత బ్రాండ్లతో గత పాలకులు ప్రజల ప్రాణాలు తీశారు. మద్యం దోపిడీపైనా విచారణ చేయిస్తున్నాం. 7 ప్రధానాం శాలపై శ్వేతపత్రాలు విడుదల చేసి వాస్తవాలను ప్రజలకు వివరించాం అని పేర్కొన్నారు.

## అనకాపల్లిలో విద్యార్థుల మృతికి కారణమైన సంస్థను మూసేస్తాం...కారకులపై చర్యలు తీసుకుంటాం

అనకాపల్లి జిల్లాలో అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తినడంతో ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. మంచి కార్యక్రమం చేసేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. తప్పులు చేయడానికి అవకాశం ఉండకూడు. ఆ ఆశ్రమాన్ని మూసేసి పిల్లలను ప్రభుత్వమే చదివించేలా చర్యలు తీసుకుంటుంది. నిర్వాహకులను విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు, సంరక్షులకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకొనేవరకు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుంది. తప్పు చేసిన వారు ఎంతగొప్పవారైనా శిక్షిస్తేనే అందరిలో భయం ఉంటుంది అని సీఎం అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 20, ఆగస్టు 2024











## సీఎం చంద్రబాబుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు

అమరావతి, మహానాడు:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పార్టీ మహిళా నేతలు మాజీ మంత్రి పీతల సుజాత, జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ డ్వాక్రా-అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, కంభంపాటి శిరీష, పలువురు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం వారికి ధన్యవాదాలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

**వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సీఎం**

వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.
ఈ సందర్భంగా సీఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరాను తీసుకుని స్వయంగా ఫోటోలు క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి... ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్‌కు శిష్టా లోషిత్ రూ.కోటి విరాళం!

**పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయం: మంత్రి లోకేష్**

అమరావతి, మహానాడు:
రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న కార్యక్రమాలతో ప్రేరణ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి కో ఆర్డినేటర్ శిష్టా లోషిత్ అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయలు విరాళం అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ కు ఈ మేరకు రూ.కోటి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ శిష్టా లోహిత్ ను అభినందించారు. లోహిత్ ఇప్పటికే కార్యకర్తల సంక్షేమ నిధి కో –ఆర్డినేటర్‌గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. అన్న క్యాంటీన్ల కోసం లోహిత్ లాంటి పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదన్నది చంద్రబాబు ఆశయమని పేదల ఆకలి తీర్చేందుకు ఎంత ఖర్చు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.
యువనేత శిష్టా లోహిత్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలు నరకం చూశారని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతో వారి కళ్ళల్లో ఆనందం కనబడుతోందని చెప్పారు. చంద్రబాబునాయుడు, లోకేష్‌ల స్ఫూర్తితో ఇకముందు కూడా సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు.





## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ సాక్షి

◆ **గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

హైదరాబాద్, మహానాడు:
అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆత్మీయత, అనురాగానికి నిలువెత్తు సాక్ష్యం రక్షాబంధన్ అని.. సోదర భావానికి సాక్షాత్కారం రాఖీ అన్నారు. సోమవారం ఉదయం విశ్వహిందూ పరిషత్ మహిళా కార్యకర్తలు గవర్నర్‌కి రాఖీ కట్టారు. రాజ్ భవన్‌లో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని పంచుకున్నారు. మంగళ హారతులు ఇచ్చి రాఖీ కట్టి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చిన తొలినాళ్లలోనే ఇంతటి ఆత్మీయత కనబరచడం అద్భుతమని.. దుర్గా వాహిని, మాత్రుశక్తి కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఆత్మీయతను, సోదర భావాన్ని పెంపొందించే ఏకైక పండుగ రక్షాబంధన్ అని అభిప్రాయపడ్డారు. తాను మహిళ సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని గవర్నర్ పేర్కొన్నారు. అంతకుముందు శాలువాతో ఘనంగా సత్కరించారు.
కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాంసింగ్, డాక్టర్ సునీత రామ్మోహన్ రెడ్డి, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, మాతృ శక్తి రాష్ట్ర ప్రముఖ్ పద్మశ్రీ, దుర్గా వాహిని రాష్ట్ర ప్రముఖ్ వాణి సక్కుబాయి, సహ ప్రముఖ్ సింధుజ, మహానగర ప్రముఖ్ శిరీష, ధర్మ ప్రసార్ ప్రాంత సహ ప్రముఖ్ సుభాష్ చందర్ పాల్గొన్నారు.

## ‘ధరణి’ సమస్యలకు త్వరలో చరమగీతం

- దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త రెవెన్యూ చట్టం
- ‘రెవెన్యూ’ను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదా చర్చాగోష్టిలో మంత్రి పొంగులేటి




హైదరాబాద్, మహానాడు:
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక పెద్దమనిషి, ఒక ఉన్నతాధికారి కలిసి కుట్రపూరితంగా రాత్రికి రాత్రి తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు, బాధలకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు ఏ భూమి చిక్కులు కూడా లేకుండా చేసే ఆదర్శవంతమైన నూతన రెవెన్యూ చట్టం – 2024ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతు సుభిక్షంగా ఉండాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై సోమవారం టూరిజం ప్లాజాలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఏర్పాటు చేసిన చర్చావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి ప్రసంగించారు.
“చట్టాలు సరిగ్గా చేయకపోతే, వాటి ఫలితాలు ఎలా ఉంటాయో గత ప్రభుత్వం తీసుకువచ్చిన 2020 రెవెన్యూ చట్టమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. గతంలో మాదిరిగా జరగకుండా ఉండడానికి ఒక రోజు ఆలస్యం అయినా కూడా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చట్టాన్ని రూపొందిస్తున్నాం. సామాన్యుని నుంచి మేధావి వరకు అన్నీ వర్గాల అభిప్రాయాలను తీసుకోవడానికి ముసాయిదా చట్టాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టడంతో పాటు ఇటువంటి చర్చావేదికలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. మార్పు కావాలని తెలంగాణ ప్రజానీకం కోరుకున్నారో ఆ మార్పుకు ధరణి నాంది పలికింది. మనం భౌతికంగా ఉన్నా లేకున్నా అధికారంలో ఉన్నా లేకున్నా మనం తీసుకొచ్చిన చట్టాలు పదిమందికి ఉపయోగపడేలా శాశ్వతంగా ఉండేలా రూపొం దించాలి. ఆ దిశగా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.
రెవెన్యూ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడే విషయంలో మాకు స్పష్టత ఉంది. రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తీసుకువస్తామని అలాగే రెవెన్యూ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తాం. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం. అలాగే రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కార విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తాం. త్వరలోనే రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్న ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఇద్దరే పని చేస్తే సాధ్యం కాదు, రెవెన్యూ ఉద్యోగులందరూ సమిష్టిగా, నిబద్ధత, జవాబుదారీతనంతో పనిచేస్తేనే సాధ్యమవుతుంది” అని అన్నారు.

## తప్పుడు ట్వీట్లు పెట్టడానికి సిగ్గులేదా జగన్?


- **ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కౌంటర్**



అమరావతి, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో జలవనరుల శాఖ అత్యంత నిర్లక్ష్యానికి, విధ్వంసానికి గురైంది జగన్ హయాంలోనే అని, ఈ విషయం దాస్తే దాగదు అని ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్టుపై ట్విట్టర్ లో జగన్ చేసిన ట్వీట్‌కు ఎమ్మెల్యే జనార్ధన్ ఘాటుగా స్పందించి, సోమ వారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వెలుగొండ ప్రాజెక్టు గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. ఫేక్ రాజకీయంతో లబ్ధి పొందాలనుకునే జగన్ దుర్మార్గపు ఆలోచనలను ప్రజలు విశ్వసించరన్నారు. గత ఐదేళ్లలో మిగిలిన 10 నుండి 20 శాతం పనులు పూర్తిచేసి వెలిగొండ ద్వారా నీళ్లివ్వలేకపోయిన మీరు నేడు బెంగళూరు యలహంక ప్యాలెస్ లో కూర్చుని ట్వీట్లు చేయడానికి సిగ్గనిపించడం లేదా అని నిలదీశారు. సలహాదారులకు, సాక్షి పత్రికకు, సర్వే రాళ్లపై బొమ్మలకు చేసిన ఖర్చు ఎంతో... సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసింది ఎంతో దమ్ముంటే ప్రకటించాలని సవాల్ విసిరారు. సాగునీటి రంగానికి, రాష్ట్ర రైతాంగానికి జగన్ ఐదేళ్ల పాపపు పాలన ఒక శాపంగా మారిందన్నారు. ఈ సంగతి ఫేక్ రాజకీయం చేసే, అంతరాత్మ లేని జగన్‌కు తప్ప రాష్ట్రంలోని ప్రతి పౌరుడికీ తెలుసన్నారు. తప్పుడు ప్రచారంతో రాజకీయం సాగదని జగన్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

## ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డి సస్పెన్షన్

అమరావతి, మహానాడు:
ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డి సస్పెండ్ అయ్యారు. ఫైబర్ నెట్‌లో అక్రమాలకు పాల్పడి, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని మధుసూదన్ రెడ్డిపై అభియోగాలు ఉన్నాయి.
నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగుల నియామకం చేశారన్న ఆరోపణలు ఉండడంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024

## రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక

- ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, మహానాడు:** రాఖీ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ కోకాపేట్ లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో పెద్ద సంఖ్యలో మహిళలు ఆయనకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల శ్రేయస్సు, భద్రత కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని హరీష్ రావు అన్నారు.









# జగనన్న భూ సర్వే పెద్ద బోగస్

- గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలన్నీ భూ సమస్యలపైనే...
- కూటమి పాలనలో కక్ష సాధింపులుండవ్
- తప్పు చేసిన వారిని వదిలి పెట్టం
- గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
- మంత్రి అచ్చెన్నాయుడు, కంభంపాటి రామ్మోహన్ రావు వెల్లడి



**మంగళగిరి, మహానాడు:** ప్రజా వినతుల స్వీకరణలో భాగంగా మంగళగిరి తెలుగు దేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయు, టీడీపీ నేతలు కంభంపాటి రామ్మోన్ రావు, డాక్టర్ శివ ప్రసాద్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు వింటూ.. నేరుగా డీజీపీ, కలెక్టర్లు, ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసి పరిష్కరించాలని వారికి సూచించారు.

- గత ప్రభుత్వంలో తమనుకొట్టి తమపైనే అక్రమ కేసులు బనాయించి నానా ఇబ్బందులు పెట్టిన పోలీసు అధికారులు నేడు మళ్లీ ముసుగు మార్చి ఉత్తమ పదవులు పొందుతున్నారని.. గత ఐదేళ్లు వైసీపీ నేతల అడగులకు మడుగులు వత్తిన ఆ పోలీసులు.. చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించారని... వారి ముసుగులు తొలగించి చర్యలు తీసుకోవాలని మైదుకూరుకు చెందిన టీడీపీ నేతలు మంత్రి అచ్చెన్నాయుడికి ఫిర్యాదు చేశారు. తమను కొట్టిన పోలీసుల ఫోటోలను చూపిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాన్ని అతిక్రమించిన వారికి పదవులు దక్కకుండా చూడాలని వేడుకున్నారు.
- పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం రెంటచింతలకు చెందిన రవికిరణ్ రెడ్డి, అప్పిరెడ్డి, సుమంత్ రెడ్డిలు వాపోతూ... అసలు నియోజకవర్గంలో లేకపోయిన హైదరాబాద్ లో ఉన్న వ్యక్తిపై అక్రమ కేసు పెట్టి సుమారు రూ. 60 లక్షలు గత ప్రభుత్వంలో వైసీపీకి కొమ్ముకాసిన ఓ పోలీసు అధికారి వసూలు చేశారని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. అలాగే తాము చేసిన వర్క్ బిల్లులు రాలేదని వాటిని ఇప్పించాలని వాపోయారు. నర్సరీల కోసం రైతుల దగ్గర భూమి తీసుకునేందుకు గత ప్రభుత్వం తెచ్చిన రిజిస్ట్రేషన్ జీవోను రద్దు చేయాలని కోరారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన అగ్రిమెంట్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.
- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం కొండాపురానికి చెందిన ఎన్.సంజీవ వరప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న భూ సర్వే వలన తమ భూమిని ప్రభుత్వ భూమిగా మార్చి చూపిస్తున్నారని.. దానితో తమకు అడంగల్ రావడం లేదని.. అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని అతను గ్రీవెన్స్‌లో మొర పెట్టుకునాడు.
- బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గం మార్టూరులోని నేతాజీ నగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తూ వైసీపీ నేతల అండతో గత ప్రభుత్వంలో అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని ఆక్రమించుకొని కట్టడాలు చేపట్టారని.. కట్టడాలు తొలగించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తోన్న రెగ్యులర్ ఏఎన్ఎంలకు వైసీపీ అన్యాయం చేసిందని.. ఎప్పటి నుండో స్వస్థలాల్లో పనిచేస్తోన్న తమను దూర ప్రాంతాల్లో వేసి సచివాలయాల్లో కొత్తవారిని తీసుకొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.
- వైసీపీ నాయకులు కోటేరు ముత్తారెడ్డి నుండి తన కుటుంబానికి ప్రాణహాని ఉందని.. తనకు రావాల్సిన డబ్బులు అడిగినందుకు ఎస్సీలమైన తమపై దాడులు చేసి గ్రామం నుండి వెలివేశారని తెలిపారు. దాంతో ఆరు నెలలుగా తెలంగాణలో ఉంటున్నామని, ఊరిలో తమతో ఎవరూ మాట్లాడనివ్వకుండా.. మంచినీళ్లు సరుకులు ఇవ్వకుండా చేశారని... దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎస్సై వైసీపీ నాయకులకే మడుగులొత్తుతున్నారని నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన నిప్పుల పల్లి కోటేశ్వరరావు వాపోయాడు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై మంత్రి నందిగామ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిని వైసీపీ నేతలు అక్రమంగా ఆన్ లైన్ చేసుకుని పట్టా తీసుకున్నారని... 1983లో ఆ భూమిని ప్రభుత్వం తన తండ్రికి ఇచ్చిందని.. ఆయన మరణాంతరం ఆ భూమిని తాము అనుభవిస్తున్నట్టు .. అయినా వైసీపీ నేతలు అక్రమంగా ఆన్ లైన్ లో ఎక్కించుకున్నారని.. దాన్ని తొలగించి, తమకు న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర వీరాయపాలెం గ్రామస్తుడు జెల్లి మస్తాన్ వాపోయాడు.
- రూ.2 వడ్డీకి 50 వేలు తీసుకుంటే దానికి 3 లక్షలు కట్టమని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని తమను ఊరిలోకి రానివ్వడంలేదని.. డబ్బులు కట్టకుంటే చంపుతామని బెదిరిస్తున్నారని మంత్రాలయానికి చెందిన్న జమ్మన గ్రీవెన్స్ ఫిర్యాదు చేశాడు. మంత్రాలయానికి చెందిన మరొక వ్యక్తి బుడగ జంగం కూడా ఫిర్యాదు చేస్తూ.. వైసీపీ నేత భీమా దగ్గర తీసుకున్న లక్షకు 10 లక్షలు వడ్డీ కట్టమని బెదిరిస్తున్నాడని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లికి చెందిన పొలమరశెట్టి మురళీ కృష్ణ వాపోతూ.. తాను టీడీపీలో ఉత్సాహంగా పనిచేస్తోన్నందున గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు తనపై అక్రమ కేసులు పెట్టారని ఆ అక్రమ కేసులు తొలగించాలని వేడుకున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ....

ఒక ప్రభుత్వం మారిన తరువాత ప్రజల బాధలను ఈ స్థాయిలో చూడటం ఇదే మొదటిసారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు అర్జీలు ఇవ్వడం, బాధలు చెప్పుకోవడం తప్పా ఏమి కనిపించడంలేదన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసి ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని సొంత కార్యక్రమాలు చేయడంతో నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికంగా భూ సమస్యలపైనే వినతులు వచ్చాయని తెలిపారు.

తాతల తండ్రుల నుండి వచ్చిన భూములు ఇప్పటికి కూడా వారి ఆధినంలోనే ఉన్నా.. రికార్డులు తారుమారు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలు చేయడం, నిబంధనలు పాటించకపోవడం జగనన్న భూ సర్వే పేరుతో పెద్ద బోగస్ సర్వే చేపట్టి ప్రజల మధ్య తగాదాలు పెట్టి ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టరని మండిపడ్డారు. ప్రజలు తెచ్చిన సమస్యలపై కలెక్టర్లు, అధికారులతో మాట్లాడి పరిష్కరానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

ఇది ప్రజా ప్రభుత్వం... ఏ చిన్న సమస్యైనా దాని పరిష్కారానికి టీడీపీ కృషి చేస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ లు ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన ఆలోచన హర్షణీయమన్నారు. ఒక జిల్లా, ఒక ప్రాంతం కాకుండా రాష్ట్రం మొత్తం భూ సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. దానికి శాశ్వత పరిష్కారం కోసం.. రాష్ట్రం ప్రభుత్వం త్వరలోనే రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తోన్నట్టు పేర్కొన్నారు. గత అయిదేళ్ళలో ఎవరికైతే ఇబ్బంది జరిగిందో వారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ళలో ఎక్కడెక్కడైతే దోపిడీ జరిగిందో ఎక్కడైతే అవినీతి జరిగిందో వాటన్నింటిని బయటపెడతామని మేము చెప్పడంతో... ఆ భయంతో రికార్డులను తగలబెడుతున్నారన్నారు.

పోలవరంలో నిర్వాసితులకు, నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వకుండా వైసీపీ నేతల సొంత పార్టీ వారికి విపరీతంగా పరిహారం ఇచ్చి అక్రమంగా దోచుకున్నట్టు తెలిపారు. వాటిని నేడు ప్రభుత్వం బయటకు తీస్తోందని భయపడి రికార్డులను తగలబెట్టారన్నారు.

తిరుపతిలో వెంకన్న ధనాన్ని దోచుకున్నారు.... అవి బయట పడతాయని ఫైల్స్ ను దగ్గం చేశారు. ఈ ఘటనలపై మా అధినేత చంద్రబాబు నాయుడు సీరియస్ గా ఉన్నారు. గత ప్రభుత్వంలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌ను ఐదు జోన్‌లుగా పెట్టి ఒక్కో జోన్‌కు ఒక్కో ఆఫీసర్‌ను నియమించుకొని.. దోపిడీకి అడ్డు లేకుండా చేసుకుని, ఇసుక, మైనింగ్, రేషన్, అక్రమ మద్యం దేన్ని వదలకుండా అక్రమ రవాణా సాగించారు. ఈ దందాకు నాడు ఓ అధికారి సహకరించాడు. ఆయన పేరు చెప్పడం కూడా ఇష్టం లేదు. ఇటువంటి దారుణాలపై ఎంక్వైర్వీ వేస్తాం. ఎవరు తప్పు చేసిన వారిని విడిచిపెట్టం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎక్సైజ్‌తో పాటు చాలా శాఖల్లో భారీ అవినీతి జరిగిందని అన్నింటిని బయపెట్టి అక్రమార్కులను కటకటాల్లోకి నెడతామన్నారు.























ఖబిజెపి రాష్ట్ర కార్యాలయంలో రక్షాబంధన్ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి నేతృత్వంలో మహిళలు బిజెపి నాయకులకు రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ తివారి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, మాజీ శాసనమండలి బిజెపి పక్ష నాయకులు ఎన్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024

# ‘పైళ్ళ దగ్ధం’ కుట్రదారులను అరెస్టు చేయండి

- **అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య డిమాండ్**



అమరావతి,

రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళు దగ్ధమవుతున్నాయని, వీటిపై విచారణ పేరిట కాలయాపన చేయకుండా అందుకు కారణమైన కుట్రదారులను వెంటనే అరెస్టు చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాకాలోని మదనపల్లెలో పెద్ద ఎత్తున ఫైళ్ళు దగ్ధం చేశారని, వేలాది మంది రైతుల భూములను అన్యాక్రాంతం చేశారని, తారుమారు చేశారని, తమపై దౌర్జన్యం చేశారనే ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. ధవళేశ్వరం కార్యాలయంలో పోలవరం ముంపు నిర్వాసితులకు సంబంధించిన నష్టపరిహారం దస్త్రాలు కాల్చేశారని, దాదాపు 4,202 కోట్ల పోలవరం ప్రధాన కాలువ నిర్మాణ పనులు, భూసేకరణ కాగితాలు కాలి బూడిద అయ్యాయనే ఆరోపణలు ఉన్నట్టు చెప్పారు. ఇటీవల విజయవాడలో కూడా కొన్ని ప్రభుత్వ కాగితాలను తగుల పెట్టారని ఆరోపించారు. ఫైళ్ళు ఎందుకు దగ్ధం అవుతున్నాయో, దీని వెనుక ఉన్న కుట్ర కోణం ఏమిటో ప్రజలకు చెప్పాలని కోరారు.

సస్పెన్షన్, బదిలీలతో సరిపెట్టే ధోరణి వీడి, కేసులు కట్టి అరెస్టు చేయాలని బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## రుణమాఫీ చేయలేదంటే
# అన్నదాతలను అరెస్టు చేస్తారా?

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



ఆదిలాబాద్, మహానాడు:

రుణమాఫీ చేయలేదంటే అన్నదాతలను అరెస్టు చేస్తారా? అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లాలో రుణమాఫీ కాలేదని శవయాత్ర చేసిన 11 మంది రైతులను అరెస్టు చేయడంపై ఒక ప్రకటనలో తప్పుపట్టారు. ఇంకా.. ఆయన ఏమన్నారంటే.. రైతు రాజ్యం కాదిది.. పోలీసు రాజ్యం. నిరసన అనేది ప్రజాస్వామిక హక్కు.. అణచివేస్తే ఆగిపోతుంది అనుకోవడం అవివేకం. రూ.15000 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసి 2 లక్షల వరకు రుణాలు తీర్చేశాం అని చెప్పుకున్నారు. మరి అన్ని రుణాలు మాఫీ అయితే ప్రభుత్వానికి ఉలుకెందుకు? రాష్ట్రంలో రైతులు రోడ్డెందుకు ఎక్కుతున్నారు? రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తయిందని సీఎం, మంత్రుల అబద్దపు ప్రకటనల కారణంగానే రైతులు ఆందోళనకు గురై నిరసనలు తెలుపుతున్నారు.

అధికార పీఠం ఎక్కగానే కాంగ్రెస్ నేతల కళ్ళు నెత్తిమీదకు ఎక్కాయి.

రాబోయే రోజుల్లో రైతులే ఈ ప్రభుత్వానికి పాడె కడతారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, రైతుకూలీలు, మహిళలు అందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని ఆరోపించారు. రైతుల మీద పెట్టిన కేసులను భేషరతుగా వెనక్కి తీసుకోవాలి.. అరకొర రుణమాఫీ చేసి రైతుల ఆందోళనకు, మానసిక వేదనకు కారణం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్


(మొదటిపేజీ తరువాయి..)

అవకాశాలను వివరించారు. 2014 నుండి 2019 వరకూ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, తీసుకొచ్చిన ఎలక్ట్రానిక్స్, ఈవీ పాలసీల గురించి వివరించారు. కియా కంపెనీని రాష్ట్రానికి తీసుకొచ్చిన విధానాన్ని ఒక కేస్ స్టడీ గా వివరించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాయితీలు కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నామని తెలిపారు.

### ఫాక్స్ కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ ఏర్పాటు చేయండి

సీఎం చంద్రబాబు చొరవతో 2014 నుండి 2019 వరకూ అనేక కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. అందులో ఫాక్స్ కాన్ కూడా ఒకటి. 14 వేల మంది మహిళలకు నాడు మీరు ఉద్యోగాలు కల్పించారు. ఇప్పుడు ఫాక్స్ కాన్ ఇండియా తన కార్యకలాపాలను విస్తరించాలని చూస్తోంది. అందులో భాగంగా కేవలం ఒక ప్లాంట్ పెట్టాలని నేను మిమ్మల్ని కోరడం లేదు. ఫాక్స్ కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేష్ కోరారు. ఫాక్స్ కాన్ మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం తాము









అందిస్తామని లోకేష్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ లక్ష్య సాధనలో ప్రధాన భూమిక పోషించాలని లోకేష్ ఫాక్స్‌కాన్ ప్రతినిధులను కోరారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకూ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. మీకు ఎలాంటి సహకారం కావాలన్నా నేనే స్వయంగా రంగంలోకి దిగుతానని వారికి లోకేష్ భరోసా కల్పించారు. ఫాక్స్ కాన్ మెగా సిటీ ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు.

### ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్ల తయారీ

ఫాక్స్ కాన్ కంపెనీ ఇండియన్ రిప్రజెంటేటివ్ వి.లీ మాట్లాడుతూ.. పెట్టుబడులు ఆకర్షణలో సీఎం చంద్రబాబు చూపించే చొరవను కొనియాడారు. ఏపీతో తమకు మంచి అనుబంధం ఉందని.. కానీ గత ఐదేళ్లలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తమకు అనేక ప్లాంట్లు ఉన్నాయని, ఇండియాలో భారీ ఎత్తున కార్యకలాపాలు విస్తరించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. త్వరలోనే తమ బృందం ఏపీ అధికారులతో చర్చిస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని అన్నారు. మీ 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యానికి మా వంతు సహకారం అందిస్తామని లీ.. లోకేష్ తో అన్నారు.

### త్వరలోనే ఏపీలో కార్యకలాపాల విస్తరణ

ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, ఉద్యోగాలు కల్పించేందుకు ఫాక్స్ కాన్ ప్రతినిధులు సోమవారం నాటి సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించారు. త్వరలోనే తమ బృందం పర్యటించి, పూర్తిస్థాయి ప్రణాళికతో మీ ముందుకు వస్తుందని కంపెనీ ప్రతినిధులు లోకేష్ కు వివరించారు. ప్రభుత్వం తరపున మీకు పూర్తి సహకారంతో పాటు వీలైనంత త్వరగా కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తామని లోకేష్ కంపెనీ ప్రతినిధులతో అన్నారు.

ఈ సమావేశంలో ఫాక్స్ కాన్ ఇండియన్ రిప్రజెంటేటివ్ వి.లీ, డైరెక్టర్ టూ ఫాక్స్ కాన్ ఛైర్మన్ ఆఫీస్ సెంథిల్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ భరత్ దండి, మేనేజర్లు హానా వాంగ్, వెక్టర్ చెన్, అసిస్టెంట్ మేనేజర్ గ్యారీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# కలుషిత ఆహారంతో ముగ్గురు విద్యార్థులు మృతి

- **ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ముఖ్యమంత్రి ఆదేశం**
- **విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడిన సీఎం**
- **బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులు, సంరక్షులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం**



అమరావతి, మహానాడు:

అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు.

ఈ ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులు, సంరక్షులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అనాథాశ్రమంలో కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థకు గురైన ఘటనలో ముగ్గురు చనిపోయారు. పలువురు విద్యార్థులు చికిత్స పొందు తున్నారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఫోన్లో మాట్లాడిన సిఎం చంద్రబాబు.. ఘటన వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చికిత్స పొందు తున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రి లోకేష్‌కు సూచించారు. ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు తరువాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిని 300 పడకలకు పెంచుతాం...

- **రూ.10 లక్షల వరకు ఉచిత చికిత్స**
- **రాష్ట్రంలోని ఆస్పత్రులకు పూర్వ వైభవం తీసుకొస్తా...**
- **గత ఐదేళ్ళలో వైసీపీ నిర్వీర్యం చేసింది**
- **వైస్సార్ బీమా పేరుతో సొంత ఇన్సూరెన్స్ కంపెనీతో అవినీతి**
- **కేంద్రం నిధులన్నీ గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది...**
- **విజిలెన్స్ విచారణ జరిపిస్తాం...**
- **వచ్చే ఐదేళ్ళ సభ్యత్వం సంఖ్య 25 లక్షలకు పెంచుతాం...**
- **రాష్ట్ర కార్మిక, కర్మగారాలు, బాయిలర్స్ అండ్ ఐఎంఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



విజయవాడ, మహానాడు:

గుణదల ఇఎస్ఐ ఆసుపత్రిని 300 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్స్ అండ్ ఐఎమ్ఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన గుణదలలోని ఇఎస్ఐ ఆసుపత్రి నూతన ప్రాంగణాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1968లో ప్రారంభించి, లక్షలాది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలందిస్తూ ప్రస్తుతం 110 పడకలున్న ఈ ఆస్పత్రిని 300 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలన్నింటిని దశలవారీగా అభివృద్ధి చేయనున్నామన్నారు. కార్మిక కుటుంబాలకు సత్వర వైద్య సేవలందే విధంగా ఇఎస్ఐ ఆస్పత్రిల్లోని అన్ని రోగాలకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

గత 5 ఏళ్ళగా ఇఎస్ఐ ఆస్పత్రులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సరైన పరికరాలు లేకుండా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయికుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. వైఎస్ఆర్ బీమా పేరుతో సొంత ఇన్యూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి అవకతవకలకు పాల్పడిరదని వీటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని మంత్రి చెప్పారు. కేంద్రం నుండి వచ్చిన నిధులన్నింటి గత ప్రభుత్వం పక్కదారి పట్టించి, కార్మిక శాఖను భ్రష్టు పట్టించిందని మంత్రి విమర్శించారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఇఎస్ఐ పరిధిలోకి తెస్తామని ఇఎస్ఐ సభ్యత్వాలను పెంచుతామని వచ్చే ఐదేళ్ళలో 25 లక్షల సభ్యత్వం పెంచే లక్ష్యంలో పనిచేస్తున్నామని మంత్రి వాసం శెట్టి సుభాష్ తెలిపారు.

విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ప్రాధాన్యతగల కార్మిక రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయిస్తాయన్నారు. గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిని కార్మిక కుటుంబానికి ఆరోగ్య భరోసా అందించే విధంగా తీర్చిదిద్దుతామని రామ్మోహన్‌రావు అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక, కర్మగారాలు, బాయిలర్స్ అండ్ ఐఎమ్ఎస్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎంఎం నాయక్, ఎంఎల్‌సి పి. ఆశోక్ బాబు, కార్మిక రాజ్య బీమా వైద్య సేవల డైరెక్టర్ వి.ఆంజనేయులు, ఇఎస్ఐసి ప్రాంతీయ సంచాలకుడు ఎ.వేణుగోపాల్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నరసరావుపేట అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- **ఎమ్మెల్యే చదలవాడ అరవింద**



నరసరావుపేట, మహానాడు:

నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రధానంగా కాలువలు, చెత్త డంపింగ్ యార్డులు, ఖాళీ స్థలాలపై దృష్టి సారించారు. పట్టణంలోని శ్మశాన వాటికల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు శ్మశాన వాటికలో చెత్త తొలగింపు, మురుగు తొలగింపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సమాధుల చుట్టూ పేరుకున్న పిచ్చి మొక్కలను తొలగించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను దగ్గరుండి పరిశీలించారు. ఐదేళ్లుగా పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. నాడు నేడు పేరుతో సొమ్ము దోచుకోవడం తప్ప ప్రజలకు కనీస సదుపాయాలపై దృష్టి పెట్టలేదని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ప్రజల అవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టానని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఐదేళ్ల తర్వాత ఏం చేసారు అని అడిగితే నీళ్ళు నమిలే పరిస్థితి నాకు రాకుండా చూసుకుంటున్నట్టు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గాన్ని సుందర పట్టణాల్లో చేర్చే వరకు విశ్రమించక పని చేస్తానని ఎమ్మెల్యే అరవింద బాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర అందించాలి

- **మంత్రి సంధ్యారాణి**

విశాఖపట్నం, మహానాడు:

గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. మొట్టమొదటిసారిగా కార్యాలయానికి విచ్చేసిన మంత్రికి ఎం.డి. కల్పనకుమారి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ గిరిజనులకు అనుబంధ ప్రాథమిక సంఘాల నెట్వర్క్ ద్వారా మద్దతు ధరలను సక్రమంగా అందించాలన్నారు. అప్పుడే గిరిజనుల సంక్షేమానికి పాటుపడినవాళ్ళం అవుతామన్నారు. అడవులపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాల నుంచి అటవీ ఉత్పత్తులు ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గిరిజన కుటుంబాలు సేకరించి, విక్రయించిన ఉత్పత్తులకు విలువ జోడించడం.. తద్వారా ఆ ఉత్పత్తులకు మెరుగైన అమ్మకపు రాబడిని ఏవిధంగా నిర్ధారిస్తున్నారని ఎండీ, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీసీసీ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి, లాభాల బాట పట్టించాలని ఆదేశించారు.

6
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024









## శ్రీ సిటిలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
























జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024























# మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి సర్కారు ప్రాధాన్యం

## ఉండవల్లిలోని నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుక

## మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు

**అమరావతి, మహానాడు:**
మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ కు హారతి ఇచ్చి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెమ్మలకు మంత్రి నారా లోకేష్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలిచామన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళల స్వయం ఉపాధికి కృషి చేశామన్నారు. అంతకుముందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మాజీ మంత్రి పీతల సుజాత, టీడీపీ డ్వాక్రా-అంగన్ వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతతో పాటు పలువురు మహిళలు మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.







8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 20, ఆగస్టు 2024

## మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో గుంటూరు రేంజ్ ఐజి భేటీ



నెల్లూరు,మహానాడు:

నెల్లూరులోని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నివాసానికి సోమవారం గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు గుంటూరు రేంజ్ ఐజి... పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం పలు విషయాలు చర్చించుకున్నారు.




## విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో

# సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకం

- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

గుంటూరు, మహానాడు:

వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకమని ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్క్ షాప్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... గురుకుల పాఠ శాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పరిశు భ్రతకు ప్రాధాన్యతివ్వాలి. నాయుడుపేట గురుకుల పాఠ శాలలో పరిశుభ్రత లేమి కారణంగా బ్యాక్టీరియా వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థుల అనారోగ్యానికి గురయ్యారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావడానికి వీలు లేదు.

గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రతి నెల హెల్త్ చెకప్‌లు నిర్వహించాలి. ఉపాధ్యాయులు విద్యా ర్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి. విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వ హించాలి. అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలి. రిమోట్ ఏరియాల్లోని గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమిస్తాం. జిల్లా కేంద్రాల్లో ఎస్సీ విద్యార్థులకు మూడు నెలల పాటు ఉచితంగా డీఎస్సీ శిక్షణ అందిస్తాం. అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యతో పాటు గత టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఏ సౌకర్యాలు లేని రోజుల్లోనే కష్టపడి చదివి అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ మహనీయులయ్యారు.

ప్రతి హాస్టల్లో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ఫొటో లుండాలి. వారి స్ఫూర్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలి.

ఉద్యోగులు కష్టపడి పనిచేసి మెరుగైన ఫలితాలు తీసుకురావాలి. అవసరమైనచోట సచివాలయ ఉద్యో గుల సహకారం తీసుకోండి. ఉద్యోగులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎస్సీల్లో తలసరి ఆదాయం పెంచేలా అధికారులు ప్రణా ళికల రూపొందించాలని అన్నారు. వచ్చే నెల మొదటి వారం నుంచి అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని

గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, మోడల్ విలేజెస్ పరిశీలిస్తానని మంత్రి అన్నారు.

అనంతరం వంద రోజుల యాక్షన్ ప్లాన్ ని మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రాష్ట్రంలోని 1051 హాస్టల్స్ లో 86 వేల సీట్లలో 32 వేల సీట్లు ఖాళీలు ఉన్నాయని వాటిని సెప్టెంబర్ లోగా భర్తీ చేస్తామన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో రూ.143 కోట్లతో మైనర్, మేజర్ రిపేర్లు చేయాల్సి ఉందన్నారు. ప్రతి వసతి గృహంలో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, ఎన్టీఆర్ విద్యోన్నతి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పొరేట్ కాలేజెస్ స్కీం, బుక్ బ్యాంకు టీం వంటి పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు.

గత ఐదేళ్లలో హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు కూడా అందించలేదని, వాటిని తిరిగి విద్యా ర్థులకే అందిస్తామన్నారు. రూ.190 కోట్లతో గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో డార్మెటరీలు కిచెన్లు పునర్నిర్మానం చేయాల్సి ఉందన్నారు. కొన్నిచోట్ల నాన్ టీచింగ్ స్టాఫ్ ని భర్తీ చేయాల్సి ఉందన్నారు. నరేగా నిధులతో గురుకులాల్లో కాంపౌండ్ వాల్స్, మరుగు దొడ్లు నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కన్న బాబు, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, అన్ని జిల్లాల సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన చిన్నారులు...

- శస్త్రచికిత్సలు చేయించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారుల కుటుంబ సభ్యులు

హైదరాబాద్,మహానాడు:

వినికిడి సమస్యతో బాధపడుతూ ప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం రాఖీలు కట్టి తమ అభిమానం చాటుకున్నారు. వినికిడి సమస్య ఉన్న అయిదేళ్లలోపు పిల్లలకు సర్జరీలు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు. దీంతో హైదరాబాద్ కోటిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో cochlear Implant సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఖరీదైన వినికిడి యంత్రాలు, సర్జరీలు చేయించుకున్నవారికి ఎల్‌వోసీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలిస్తోంది. చికిత్సల అనంతరం ఉచితంగా వినికిడి యంత్రాలతో పాటు ఏడాది పాటు AVT( Auditions Verbal Therapy) అందిస్తారు. ఇటీవల ఈ సర్జరీలు చేయించుకున్న పలువురు చిన్నారులు ENT ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ ఆచార్య, వైద్యురాలు డీకే వీణ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ పిల్లలకు శస్త్రచికిత్సలు చేయించినందుకు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బండ్రు శోభారాణి, నెరేళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు.



అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకి రాఖీ కట్టిన మంత్రి సీతక్క, శాసనసభ్యురాలు రాగమయి తదితరులు



రాఖీ పౌర్ణమి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ.

## తెలంగాణతోనే కొనసాగుతాం...

- కేన్స్ టెక్నాలజీ వెల్లడి

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణతోనే కొనసాగుతామని సెమీకండక్టర్ల తయారీ సంస్థ కేన్స్ టెక్నాలజీ తేల్చి చెప్పింది. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని సంస్థ సీఈవో రఘు ఫణికర్ స్పష్టం చేశారు. ఈ నెల 23న కొంగరకలాన్‌లో కేన్స్ సంస్థ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్‌ను ప్రారంభించబోతున్నది. ఈ కార్యక్రమా



నికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రఘు ఫణికర్ సోమవారం సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఓశాట్ యూనిట్ ఇండియన్ సెమికండక్టర్ మిషన్ పరిశీలనలో ఉంది. ఐఎస్ఎం అనుమతి రాగానే ఓశాట్ యూనిట్ ఆపరేషన్స్ ప్రారంభిస్తామని ఫణికర్ స్పష్టం చేశారు.



కేటిఆర్‌ను కలిసిన శ్రీలంక వాణిజ్య, పర్యావరణ శాఖల మంత్రి సతాశివన్ వియలందేరన్.. హైదరాబాద్‌లోని కేబుల్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల అభివృద్ధిని చూస్తే.. సింగపూర్‌ను తలపించేలా ఉందని ప్రశంసించారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా కేటిఆర్ తెలంగాణను పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన తీరును సతాశివన్ అభినందించారు.



కేటీఆర్‌కు రాఖీ కట్టిన కృత్తిక

జనవరిలో వీధి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన కృత్తికకు వైద్యం చేయించిన కేటీఆర్.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 20, ఆగస్టు 2024




## ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న 'వేట్టైయాన్'

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్'. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. సామాజిక పరమైన సమస్యలను తెలియజేసేలా సినిమాలు చేస్తూ విమర్శకులు ప్రశంసలను అందుకున్న దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కాంబోలో రాబోతున్న ఈ పాన్ ఇండియ మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్ష్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్'. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాల తర్వాత రజినీకాంత్, రాక్ స్టార్ అనిరుద్ రవిచందర్ కలయికలోనూ రానున్న నాలుగో సినిమా కూడా ఇదే కావటం విశేషం. 'వేట్టైయాన్' చిత్రంలో భారీతారాణం కూడా నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషయమేమంటే అంధాకానూన్, గిరఫ్తార్, హమ్ సినిమాల తర్వాత రజినీకాంత్, అమితాబ్ కలిసి నటిస్తోన్న నాలుగో సినిమా ఇది. ఇంకా ఈ చిత్రంలో మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## 'మెకానిక్ రాకీ' డబ్బింగ్ ప్రారంభం



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్ టైనర్ గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు.

ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగల్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు సినిమా డబ్బింగ్ స్టార్ట్ అయ్యింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి జెక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు.మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది.

## 'కమిటీ కుర్రోళ్ళు' ఎంటైర్ టీమ్ కష్టం తెరమీద కనిపించింది: మెగాస్టార్ చిరంజీవి

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను పరిచయం చేస్తూ ఈ చిత్రానికి యదు వంశీ దర్శకత్వం వహించారు.ఆగస్ట్ 9న ఈ చిత్రం విడుదల అవ్వగా. డిఫరెంట్ కంటెంట్‌తో అన్నివర్గాల వారిని ఆకట్టుకుని వసూళ్లను రాబడుతోంది. ప్రేక్షకుల ప్రశంసలతో పాటు విమర్శకుల ప్రశసంలను అందుకున్న ఈ సినిమాకు సెలబ్రిటీల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, స్టార్ డైరెక్టర్ సుకుమార్, క్రిష్, దేవిశ్రీప్రసాద్ ఇలా చాలా మంది కమిటీ కుర్రోళ్ళు టీమ్‌ను అభినందించారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాను ప్రత్యేకంగా వీక్షించి ఎంటైర్ టీమ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదువంశీతో పాటు చిత్రంలోని నటీనటులందరూ చిరంజీవిని కలుసుకున్నారు. వారందరితో చిరంజీవి ప్రత్యేకంగా ముచ్చటిస్తూ సక్సెస్‌లో భాగమైన ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ..



చిరంజీవి మాట్లాడుతూ మా నిహారిక నిర్మించిన "కమిటీ కుర్రోళ్ళు' సినిమాను చూశాను..

చాలా చక్కగా ఉంది. అందరూ కొత్త కుర్రాళ్లే. చాలా బాగా చేశారు. సినిమా చూస్తున్నప్పుడు కొత్తవాళ్లు యాక్ట్ చేస్తున్నారనే విషయాన్ని మరచిపోయాను. ఎమోషనల్ సీన్స్ చాలా చక్కగా పండాయి.

## "క" సినిమా నుంచి 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' ఫస్ట్ సింగిల్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' ను ఈ రోజు రిలీజ్ చేశారు. ఈ పాట హీరో కిరణ్ అబ్బవరం వాసుదేవ్ క్యారెక్టరైజేషన్ ను ఆవిష్కరించింది. 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' పాటకు సనాపతి భరద్వాజ పాత్రుడు లిరిక్స్ రాయగా..సామ్ సీఎస్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. కపిల్ కపిలన్ ఆకట్టుకునేలా పాడారు.

'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' పాట ఎలా ఉందో చూస్తే – 'ఏ మొదలు తుదలు లేని ప్రయాణం. ఏ అలుపూ సొలుపు లేని విహారం. ఏ చెరలు తెరలు తెలియని పాదం..ఈ మజిలీ ఒడిలో ఒదిగిన వైనం,నిన్న మొన్న ఉన్న నన్ను చూశారా..వెన్ను దన్ను అంటూ ఏముంది. ఒంటరివాడినని అంటారా నాతో పాటు ఊరుంది...' అంటూ హీరో వాసుదేవ్ పాత్రను ప్రతిబింబిస్తూ 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' పాట సాగుతుంది. "క" సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.





## సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక' మీ ముందుకొస్తున్నాం: నిర్మాత దిల్‌రాజు

దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. హీరో సుహాస్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఈ సినిమా నుంచి 'నా ఫేవరేట్ నా పెళ్లాం' సాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ "సుహాస్‌కు ముందుగా హ్యాపీ బర్త్ డే. తండ్రికి ఉండే కష్టాలను అందరం చూసే ఉంటాం. ప్రతీ ఇంట్లో ఉండేదే. హ్యాపీగా ఉండే కష్టాలు. జనక అయితే గనక కాన్సెప్ట్ గురించి సందీప్ చెప్పినప్పుడు సినిమా చేద్దామని అన్నాను. తర్వాత తను ప్రశాంత్ వర్మ, ప్రశాంత్ నీల్ దగ్గర రైటర్‌గా జాయిన్ అయ్యాడు. వర్క్ చేశాడు. ప్రశాంత్ కూడా కాన్సెప్ట్ విని బాగుందనటంతో స్క్రిప్ట్ రెడీ చేశాం. సుహాస్ కంటే ముందు చాలా మంది ఈ కథను విన్నారు. అందరూ ఎగ్జయిట్ అయ్యారు. కానీ అమ్మో! మేం చేస్తే ఎలా ఉంటుందో అని అన్నారు. బలగం రిలీజ్ తర్వాత నేనే ఓ రోజు సందీప్, హర్షిత్‌లను పిలిచాను. సుహాస్‌తో చేస్తే బావుంటుందని చెప్పాను. తనైతే కథతో రీచ్ అవుతాడనిపించిందన్నాను. వెంటనే వాళ్లు కూడా బావుంటుందన్నారు. మంచి కాన్సెప్ట్‌తో సినిమాలు వచ్చి ఆడుతున్నప్పుడు మాకొక కిక్ వస్తుంది. దీన్ని హ్యూమరస్‌గా, మంచి కాన్సెప్ట్‌తో సినిమా చేశారు. సినిమా చూశాను. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమాను మీరు చూడబోతున్నారనే నమ్మకంతో ఉన్నాం. సెప్టెంబర్ 7న సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అన్నారు.

## 'కన్నప్ప' నుండి కంపడు, గవ్వరాజు క్యారెక్టర్స్ లుక్స్

డైనమిక్ హీరో విష్ణు మంచు అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మూవీ ప్రమోషన్స్ అప్డేట్స్‌ను అగ్రెసివ్‌గా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి సోమవారం చిత్రం నుంచి ముఖ్యమైన అప్డేట్‌ను ప్రకటిస్తున్నారు. సినిమాలో కీలకమైన, విభిన్న మైన పాత్రలను పోషిస్తున్న దిగ్గజ నటీనటుల లుక్స్‌కు సంబంధించిన పోస్టర్స్ విడుదల చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మధుబాల,శరత్‌కుమార్, దేవరాజ్ వంటి ప్రముఖ నటులు పోషిస్తున్న పాత్రలకు పరిచయం చేస్తూ, వారి పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను విడుదల చేస్తూ సినిమా పట్ల అంచనాలను పెంచుతున్నారు. తాజాగా ఈ చిత్రంలో ప్రముఖ నటుడు ముఖేష్ రుషి పోషిస్తున్న పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌తో పాటు మరో ప్రముఖ నటుడు బ్రహ్మాజీ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కంపడు పాత్రలో ముఖేష్ రిషి, గవ్వరాజుగా బ్రహ్మాజీ ఈ చిత్రంలో కనిపించనున్నారు. వారు అత్యంత పురాతన పుళిందుల జాతికి చెందిన అత్యంత భయంకరమైన తెగకు చెందినవారు. సదాశివ కొండలలో జన్మించిన వీరిని భద్రగణం అని కూడా అంటారు. వారు 'వాయులింగానికి వంశపారంపర్య సేవకులు మరియు రక్షకులు. కంపడు నాయకుడు మరియు భద్రగణాన్ని నడిపిస్తాడు. ఈ వంశం త్రిశూలాలను ఉపయోగించడంలో ప్రత్యేకత కలిగి వున్నవారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ముఖేష్



రిషితో పాటు బ్రహ్మాజీ కూడా కనిపించారు. పోస్టర్‌లో వారి లుక్ ఫెరోషియస్‌గా కనిపిస్తుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144